శివకుమార్ కుటుంబానికి ఇన్సురెన్స్ చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

బీఆర్ఎస్ బీమా చెక్కు అందజేత

అర్వపల్లి, మే 23 : మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి శివకుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ క్రీయాశీల సభ్యత్వం ఉండడంతో మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును గురువారం తిరుమలగిరిలో నివాసంలో నామిని అంజమ్మకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అందజేశారు. అనంతరం బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు, నాణ్యతండాకు చెందిన కేలోతు రవీందర్‌నాయక్ తండ్రి టాకిర్యా ఇటీవల మరణించడంతో కిశోర్‌కుమార్ రవీందర్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్పీటీసీ దావుల వీర ప్రసాద్‌యాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు సోమేశ్‌గౌడ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

● ఆర్డీఓ సూర్యనారాయణ

నడిగూడెం : నడిగూడెంలోని ఎన్నికల కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

నడిగూడెం, మే 23 : ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. పట్టభద్రులు అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట కొండలమ్మ, వీరబాబు ఉన్నారు.

ఎన్నికల సజావుకు సహకరించాలి

నూతనకల్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు సహకరించాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు అన్నారు. తాసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో 1,335 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టభద్ర ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో డీటీ శ్రీధర్, ఆర్ఐ ప్రసాద్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 9,145 మంది విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, మే 23 : ఇంటర్మీడియట్ సంప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జానపాటి కృష్ణయ్య తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పలు సెంటర్లను ఆయన పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఫస్టియర్ విద్యార్థులకు ఉదయం 9 మధ్యాహ్నం 12 గంటల వరకు, సెకండియర్ విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9,125 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానుండగా అందులో జనరల్ విద్యార్థులు 7,955 , ఒకేషనల్ విద్యార్థులు 1,190 మంది ఉన్నట్లు వెల్లడించారు.

నేడే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష

- 5 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- హాజరుకానున్న 2,362 మంది విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, మే 23 : జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.నర్సింహారావు గురువారం తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 5 కేంద్రాలను ఆయన పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఐదు కేంద్రాల్లో 2,362 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉదయం 11 గంటల తర్వాత నిమిషం ఆలస్యమైన పరీక్షా కేంద్రంలోకి అనుమతించరన్నారు. విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్, పెన్సిల్, పెన్, ఎరైజర్ మాత్రమే తీసుకు రావాలని ఏ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని పేర్కొన్నారు.

అడిగిన ప్రతి కూలీకి పని కల్పించాలి

● పీడీ మధుసూధన్‌రాజు

లింగాలలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న పీడీ మధుసూధన్‌రాజు

పెన్‌పహాడ్, 23 : అడిగిన ప్రతి కూలీకి ఉపాధి హామీ పథకంలో భాగంగా పని కల్పించాలని డీఆర్‌డీఓ పీడీ మధుసూధన్‌రాజు సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని లింగాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. మస్టర్ రోల్ పని వివరాలు, కూలీలకు వేతనాలు సకాలంలో అందుతున్నాయా లేదా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వలసల బారిన పడకుండా కూలీలందరూ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏపీఓ రవి, ఈసీ మహేశ్, టీఏ వెంకటేశ్వర్లు, కార్యదర్శి రమేశ్, ఎఫ్ఏ నిర్మల పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి

కోమటిరెడ్డి జ్యోతి W/o.వెంకటేశ్వరెడ్డి, గ్రా॥మేళ్లదుప్పలపల్లి, మం॥నల్లగొండ నాకు సంబందించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ లింక్ డాక్యుమెంట్ No.4932/2014, గలది నేను నల్లగొండలోని ప్రకాశంబజార్ నుండి మేళ్లదుప్పలపల్లికి ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు సంప్ర॥9885738986.

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.

NT-327722-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు నచ్చిన సమాచారం కొరకు చదువుతారు మాత్రం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యోగానంద కార్యాలయం, గ్రా॥ పర్వతగిరి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | సూర్యాపేట : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777630 | మిర్యాలగూడ : 9182777059 | తుంగతుర్తి : 9182777630

పట్టభద్రులంతా ఏకమై రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

● మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

సూర్యాపేట టౌన్ : పట్టణంలోని విద్యానగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

సూర్యాపేట టౌన్, మే 23 : మేదావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారులు, యువత ఇలా అన్ని రంగాల పట్టభద్రులంతా ఏకమై ఈ నెల 27న జరుగనున్న వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన పట్టభద్రుల ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఆలోచన చేసి విద్యావంతుల సమస్యల పట్ల అవగాహన ఉన్న, ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డిని చట్టసభల్లోకి పంపాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ మోసపూరిత పార్టీలేనని, ఆ పార్టీల అభ్యర్థులకు ఓటేస్తే ఓటు వృథాయే తప్ప ఎవరికీ ఉపయోగపడదన్నారు. మాయ మాటలతో, మోసపూరిత హామీలతో శాసనసభ ఎన్నికల్లో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య పాలన తీరు అందరికీ అర్థమైందన్నారు. అటువంటి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్నను గొప్పగా చూపిస్తూ ఓట్లడగడం విడ్డురంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుడు భావ్‌సింగ్, లింగరాజు పాల్గొన్నారు.

నయా నయీమా? ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డినా? : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ రాకేశ్‌కుమార్

కోదాడ : మేధావులు, పెద్దల సభకు పంపేది సమాజానికి పట్టిన చీడ పురుగు నయా నయీనా ? లేక ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డినా పట్టుభద్రులు ఆలోచించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి రాకేశ్‌కుమార్ అన్నారు. గురువారం కోదాడ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ఆడవాళ్ల ఫొటోలు మార్చడం, వారిని అవమానించడం, రాజకీయ నాయకులను పరుష పదజాలంతో దూషించడం తదితర అభియోగాలపై 56 క్రిమినల్ కేసులను పునికి పుచ్చుకున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు తగిన బుద్ధి చెప్పి ఉన్నత విద్యావంతుడు, మేధావి, తెలంగాణ ప్రజల ఆకాంక్షల పట్ల శాస్త్రీయ అవగాహన ఉన్న ఏనుగుల రాకేశ్‌రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌తో పాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని తీన్మార్ మల్లన్న ఏ స్థాయిలో విమర్శించాడో అందరికీ తెలిసిందే నన్నారు. అటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి సమాజానికి ఏం సందేశం ఇద్దామనుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష అభ్యర్థి గెలిస్తేనే అధికార పక్షాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగ, ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాల సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక రాకేశ్‌రెడ్డికి తమ తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు యుగేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి : హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి

హుజూర్‌నగర్ ,మే 23 : ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేరు చెబితేనే అంతా భయపడుతున్నారని, ఒక బ్లాక్ మెయిలర్‌కు టిక్కెట్ ఇచ్చి ఆ పార్టీ తన సిద్ధాంతాన్ని బయట పెట్టిందన్నారు. అధికారంలోనివచ్చిన రెండు నెలల్లోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసిందని దుయ్యబట్టారు. మహిళలకు స్కూటీలు, నిరుద్యోగులకు నగదు కార్డు ఏమైందని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేసే దమ్మున్న రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పార్టీ నాయకులు డాక్టర్ కేఎల్ఎన్‌రెడ్డి, బెల్లకొండ అమర్, జక్కుల నాగేశ్వర్‌రావు, దొడ్డా నరసింహారావు, నగేశ్ రాథోడ్, ఉపేందర్, ములకలపల్లి రాంబాబు పాల్గొన్నారు.

గరిడేపల్లి : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండల అధికార ప్రతినిధి రాం సైదులు, పొనుగోడు గ్రామాధ్యక్షుడు చామకూరి అంజిగౌడ్ అన్నారు. పొనుగోడు గ్రామంలో రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు.

కోదాడ టౌన్ : రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కోదాడ పట్టణ 26వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు ఎస్‌కే నయీం, వార్డు ఇన్‌చార్జి మహ్మద్ షాకీర్ అధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పిట్టల భాగ్యమ్మ, వార్డు కార్యదర్శి జహీర్, మహిమూద్, అబ్బు, ఆరిఫ్, నసీర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టితో గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో దూపటి రవీందర్, నరోత్తంరెడ్డి, బర్ల వెంకన్న, మూల వెంకట్‌రెడ్డి, యాకూబ్‌నాయక్, బెడద కరుణాకర్, త్రిశూల్, వెంకన్న, కృష్ణ, జగన్, మల్లేశ్, ఉమేశ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండలంలోని అన్నారం, గొట్టిపర్తి, గానుగుబండ గ్రామాల్లో రాకేశ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, తునికి సాయిలు, దొంగరి శ్రీను, మట్టపల్లి వెంకట్, గోపగాని శ్రీను, గోపగాని వెంకన్న, తడకమళ్ల రవికుమార్, శ్రీకాంత్, వెంకటేశ్, దుర్గయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

నాగారం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు. అలాగే మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుడు కన్నెబోయిన కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచి సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన రాకేశ్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వలేదన్నారు. అందరూ బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గుండగాని అంబయ్య, రాంరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, మండల యూత్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, కూరం వెంకన్న, సోమయ్య, అంజయ్య, సైదులు, మల్లేశ్, రామ్మూర్తి, వెంకటేశ్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : పొనుగోడులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు వివరిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఒట్టెందు నరసింహారెడ్డి

కోదాడ : కోదాడలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ రాకేశ్‌కుమార్, పక్కన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నాగారం : ఎంపీడీఓ కార్యాలయంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉప్పలయ్య



తుంగతుర్తి : అన్నారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ టౌన్ : కోదాడ పట్టణ 26వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఎస్‌కే నయీం

రాకేశ్‌రెడ్డి గెలుపునకై సైనికుల్లా పని చేయాలి

● ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

సూర్యాపేట టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్

సూర్యాపేట టౌన్, మే 23 : ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలుపించుకునేందుకు బీఆర్ఎస్ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలని ట్రైకార్ మాజీ చైర్మన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రాంచందర్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం చివ్వెంల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. అధికారం చేపట్టి ఐదు నెలలు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ తీవ్రంగా విఫలమైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో హామీలు అమలు కావాలన్నా, అభివృద్ధితో పాటు ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత సమస్యలు పరిష్కారమవ్వాలంటే చట్ట సభల్లో ప్రశ్నించే గొంతుకలు కావాలన్నారు. అటువంటి గొంతుక బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎల్.ఎన్.రావ్, జూలకంటి జీవన్‌రెడ్డి, రౌతు నర్సింహారావు, లచ్చిరామ్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాలకవీడు, మే 23 : మండలంలోని రావిపహాడ్, మహంకాళీగూడెం గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ నర్సింహనాయక్ గురువారం తెలిపారు. 33/11 కేవీ, జాన్‌పహాడ్ సబ్ స్టేషన్ పరిధి రావిపహాడ్ ఫీడర్ పరిధిలో దక్కన్ సిమెంట్ లారీ యార్డు వద్ద విద్యుత్ లైన్లు మార్పిడి చేస్తున్నందున ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రావిపహాడ్, మహంకాళీగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనున్నట్లు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చింతచెట్టు పైనుంచి పడి యువకుడి మృతి

మేళ్లచెర్వు, మే 23 : చింతచెట్టుపై నుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన షేక్ సైదాహుస్సేన్ దినసరి కూలీ. గురువారం చింతచిగురు కోసం స్థానిక నాగులచెరువు పక్కన ఉన్న చింతచెట్టు పైకి ఎక్కాడు. ప్రమాదవశాత్తు ఎండిన కొమ్మపై నుంచి జారిపడడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సైదాహుస్సేన్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

తుంగతుర్తి, మే 23 : ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని అన్నారం గ్రామంలో గురువారం జరిగింది. గీత కార్మికుడు పాలకుర్తి యాదయ్య (52) గ్రామ శివారులో రోజువారీగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారడంతో చెట్టుపై నుంచి కింద పడ్డాడు. తీవ్ర గాయాలైన యాదయ్యను తుంగతుర్తి ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నాగారం, మే 23 : పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. బిక్కేరు వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా బుధవారం రాత్రి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేసి, డ్రైవర్, ఓనర్‌పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హనుమాన్ జయంతి ఉత్సవాలకు రండి

● రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌కు సూర్యక్షేత్ర వ్యవస్థాపకుల ఆహ్వానం

అర్వపల్లి, మే 23 : మండలంలోని తిమ్మాపురంలో జూన్ 1న నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకలకు హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డికి సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి గురువారం సూర్యాపేటలో ఆహ్వాన పత్రికను అందజేశారు. జూన్ 1న శనివారం ఉదయం హనుమాన్ జయంతి వేడుకలతో పాటు సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గణపురం నరేశ్, గుండ యాదగిరి, వెంకటేశ్వర్లు, హరినాథ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తులు

సూర్యాపేట, మే 23 : వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన బాలబాలికలకు 2024 సంవత్సరం ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులను అందించడం జరుగుతుందని ఇందుకు జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వెంకటరమణ ఒక ప్రకటలో తెలిపారు. ఐదేండ్ల నుంచి 18 సంవత్సరాలు ఉన్నవారు ఈ పురస్కారాలకు అర్హులన్నారు. ఇన్నోవేషన్, సోషల్ సర్వీస్, ధైర్య సాహసాలు, పాండిత్యం, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు వంటి రంగాల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలన్నారు. https://awards.gov.in నేషనల్ అవార్డు పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నజీర్‌బాబాకు బెస్ట్ సర్వీస్ అవార్డు

బొడ్రాయిబజార్, మే 23 : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బ్లడ్ సోజర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నజీర్‌బాబాకు మహనీయుల పురస్కారం బెస్ట్ సర్వీస్ అవార్డు లభించింది. మాతృదేవోభవ పితృదేవోభవ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐఆర్ఎస్ అసిస్టెంట్ కమిషనర్ సందీప్‌బాగా చేతుల మీదుగా నజీర్‌బాబా అవార్డు అందుకున్నారు.

రెండు కేంద్రాల్లో పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు

సూర్యాపేట, మే 23 : జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరిగే పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలకు జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. హూజూర్‌నగర్ ఉన్నత పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా అందులో 254 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. మరో కేంద్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయగా అందులో 217 మంది విద్యార్థులు పరీక్ష రాయడం జరుగుతుందని వెల్లడించారు.

కమనీయం.. మట్టపల్లి లక్ష్మీనృసింహుడి కల్యాణం

మంగళసూత్రాన్ని చూపుతున్న అర్చకులు

మఠంపల్లి, మే 23 : పంచ నారసింహ క్షేత్రాల్లో ఒకటిగా వెలుగొందుతున్న మట్టపల్లి రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కల్యాణం గురువారం